కవర్ స్టోరీ

# 100 సింధూ వైభవానికి వందేండ్లు



భారతావనికి ఎందరో వచ్చారు..
శతాబ్దాలపాటు ఇక్కడ హుకుం చేశారు!
దోచుకున్నంత దోచుకున్నారు!
మనకు బతకడం చేతకాదని గేలి చేశారు. ఇక్కడి వాళ్లకు కట్టూబొట్టూ,
నాగరికత నేర్పిందే తామని చరిత్ర రాసుకున్నారు.
కానీ, మన వైభవం ఏనాటిదో చాటి చెప్పింది సింధూ నాగరికత. వేల సంవత్సరాల కిందట
వందల ఏండ్లు కొనసాగిన సింధూ వైభవం.. ప్రపంచానికే పాఠం. నేటి మన మేటి జీవన విధానానికి మూలం.
పరిపాలనలో సూత్రాలు, గృహనిర్మాణంలో చిత్రాలు, వ్యవసాయంలో విధానాలు.. అత్యున్నత జీవనశైలికి ఆలవాలమై,
భారతదేశ అస్తిత్వాన్ని చాటి చెప్పిన సింధూ నాగరికత వైభవం వెలుగు చూసి వందేండ్లు అయింది.



... డా|| ద్యావనపల్లి సత్యనారాయణ